## రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలకు కొత్తూరు విద్యార్థిని ఎంపిక

**కొత్తూరు, నవంబరు 10, ప్రభాతవార్త:** టిఎస్ఎటి-టిజిహెచ్ఎంఎ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్యువల్ విద్యార్థుల కాంపిటేషన్‌లో కొత్తూరు మండల కేంద్రంలోని పీఎం శ్రీ హైస్కూల్ (జడ్పిహెచ్ఎస్) విద్యార్థిని గీత రాష్ట్రస్థాయికి ఎంపికై కీర్తి సాధించింది. సోమవారం బాలాపూర్ మండలం జిల్లెల్లగూడ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలో 9వ తరగతి విద్యార్థిని గీత మొదటి స్థానం సాధించింది. ఈ విజయంతో ఆమె నవంబర్ 12న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పాల్గొననుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి అయినా అంగూర్ నాయక్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు శిరీష, పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు గీతను అభినందించారు. విద్యార్థిని గీత కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి మూలమని పేర్కొన్నారు.


విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు,గ్రామస్తులు





రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


## మంత్రి అజహరుద్దీన్‌కు హజ్ కమిటీ సభ్యుడు అభినందన

**శామీర్‌పేట, నవంబరు 10, ప్రభాతవార్త :** బారత క్రికెట్ మాజీ కెప్టెన్, రాష్ట్ర మంత్రి అజరుద్దీన్ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించటంతో రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ (శామీర్‌పేట) మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. సోమవారం శామీర్‌పేట నుంచి ఆయన సచివాలయంకు వెళ్లి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజరుద్దీన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ముజీబుద్దీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణలో మంత్రివర్గంలో ఇటీవల నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి సోమవారం నగరం లోని సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించి నందున ఆయన కలిసి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు పాల్గొన్నారు.


అభినందనలు తెలుపుతున్న రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్

# గ్యాంగ్‌మెన్లు కనుమరుగు



**రోడ్ల రిపేర్లలో కీలకపాత్ర**

**మూడు దశాబ్దాలుగా నియామకాల్లేవ్**

**ఆర్అండ్‌బీ, పంచాయత్‌రాజ్ శాఖల దుస్థితి**


**వికారాబాద్ ఆర్అండ్‌బీ డివిజన్‌లో 150 మంది విధులు**

**ఒక్కొక్కరుగా పదవీ విరమణ .. మిగిలింది 20 మంది**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెల్లవారగానే ట్రింగ్ మంటూ సైకిల్ బెల్లు మోగేది. గ్యాంగ్‌మెన్ల డ్యూటీ షురూ అయిందని చదువురాని వారికీ అర్థమయ్యేది. సైకిళ్ల చప్పుడుకు పల్లె నిద్ర లేచి దైనందిక కార్యక్రమాల్లో మునిగిపోయేది. కానీ మూడు దశాబ్దాలుగా బెల్లు మూగబోయింది. గ్యాంగ్‌మెన్ల జాడ కనిపించడం లేదు. అసలు ఈకాలం పిల్లలకు గ్యాంగ్‌మెన్ అంటే తెలియదంటే అతిశయోక్తి కాదేమో!. రోడ్లు భవనాలు, పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ శాఖల్లో ఒకప్పుడు గ్యాంగ్‌మెన్లు విధుల్లో ఉండేవారు. రోడ్ల మరమ్మతు, ప్రమాదకరమైన మలుపుల వద్ద బోర్డుల ఏర్పాటు, రోడ్లపై వర్షపు నీరు నిలిస్తే తొలగించడం, గుంతలను పూడ్చివేయడం వంటి పనులను చకచకా చేపట్టేవారు. నాలుగో తరగతి ఉద్యోగులుగా గ్యాంగ్‌మెన్లను నియమించుకుని ఈ పనులన్నీ వారిచేత పూర్తి చేయించేవారు. రోజూ వారు సైకిళ్లపై తమ పరిధిలోని రహదారులను పరిశీలించేవారు. నిత్యం 10 నుంచి 20 కిలోమీటర్ల మేరకు గ్యాంగ్‌మెన్లు సైకిళ్లపై పలుగు, పార, గంపలతో వెళ్లి అప్పటికప్పుడు తాత్కాలిక మరమ్మతులు చేపట్టేవారు. రోడ్లకు అడ్డంగా చెట్లు పడినా వాటిని తొలగిండం, ప్రమాదకరమైన మలుపుల వద్ద సూచికబోర్డులు ఏర్పాటు చేయడం, ఒకవేళ పాత బోర్డులు కనిపించకుండా ఉంటే కొత్త వాటిని అమర్చడం విధిగా ఏర్పాటు చేస్తుండేవారు. ఆర్అండ్‌బీ, పంచాయత్‌రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణ నెలకో, రెండు నెలలకో ఉండేది. అప్పుడప్పుడు వర్క్ ఇన్స్‌పెక్టర్లు రహదారులను పర్యవేక్షించి గ్యాంగ్‌మెన్లకు తగిన సూచనలు ఇచ్చేవారు. ప్రతికిలోమీటరుకు ఒకచోట కంకర కుప్పలు, బ్లాక్ తారు డబ్బాలను ఏర్పాటు చేసేవారు. ఈ మెటీరియల్‌ను ఉపయోగించి మరమ్మతులు చేశారు. దానివల్ల అప్పట్లో కొత్త రోడ్ల నిర్మాణం కంటే గ్యాంగ్‌మెన్ల మరమ్మతులతోనే ప్రయాణం సాఫీగా సాగింది.

కానీ ముప్పై ఏళ్లుగా గ్యాంగ్‌మెన్ల నియామకం నిలిచిపోయింది. ఆయా ఇంజనీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జూనియర్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సూపరిండెంట్ ఇంజనీర్ల పోస్టులు భర్తీగా ఉన్నా గ్యాంగ్‌మెన్లు మాత్రం లేకపోవడం శోచనీయం. 1995లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ విభాగాలు పూర్తిగా నిర్వీర్యమైనాయని విమర్శలు ఉన్నాయి. అప్పటి వరకు వికారాబాద్ డివిజన్‌లో ఆర్అండ్‌బీలో 150 మంది గ్యాంగ్‌మెన్లు పని చేశారు. ఒక్కొక్కరుగా పదవి విరమణ చేశారు. కొంతమంది విధి నిర్వహణలో చనిపోయారు. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా అంతటా 20 మంది మిగిలిపోయారు.

# ఇక భరించలేం సార్




**ఎంపిడివోను మార్చకపోతే మూకుమ్మడిగా సెలవు పెట్టేస్తాం**

**పెద్దేముల్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఆయన ఓ మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపిడివో). మండలంలో ఉన్న అన్ని పంచాయతీలను అభివృద్ధి పథంలో పయనించేలా కృషిచేయడం.. ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగింపచేయడం అయన బాధ్యత. అయితే తన రూటే సవ'రేటు'గా మార్చుకున్నారు ఆయన. ప్రభుత్వ అధికారిని కదా అని ఆయన ఆఫీసులో కూర్చుని టైమ్ కాగానే వెళ్లిపోవడం చేయరు.. నిత్యం తన మండల పరిధిలోని ఏదో ఒక గ్రామాన్ని తిరుగుతూ పంచాయతీలను తనిఖీ చేస్తూ ఉంటారు. అలా అని ఆయనేదో స్ట్రిక్ట్ ఆఫీసర్ అనుకుంటే పొరపాటే.. అక్కడే అసలు కిటుకు ఉంది. తనిఖీలు చేసేది పంచాయతీల నిర్వహణ సరిగ్గా ఉందో లేదో తెలుసుకోవడానికి కాదు! వాళ్ల లొసుగులతో బెదిరించి పంచా యతీ సెక్రటరీల నుంచి డబ్బులు గుంజుకోవడానికి!! ఏ పంచాయతీ అధికారి అయినా సరే ఎంపీడీవో గ్రామాన్ని తనిఖీ చేసి వెళ్లేలోపు ఆయనకు డబ్బులు ఇవ్వాలి.. లేదంటే సదరు పంచాయతీ సెక్రటరీలపై ఏదో ఒక యాక్షన్ తప్పదు! ఇదంతా వికారాబాద్ పెద్దేముల్ మండల ఎంపిడివో అవినీతి బాగోతం.

**పెద్దేముల్ మండలంలో పంచాయతీ కార్యదర్శుల అల్టిమేటం**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి అవినీతి పర్వంపై ఎమ్మెల్యేను కలవటానికి సమాయత్తం**

**తనిఖీల పేరుతో ఒక్కో పంచాయతీ నుంచి రూ.10 వేల వరకూ గుంజుతున్నారని ఆరోపణ**

**డబ్బులు లేకుంటే పన్నులు వసూలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వెల్లడి**

**మాటవినకపోతే ఏదో ఒక లొసుగు చూపించి బెదిరింపులు**

**వారానికి రెండు పంచాయతీలు**

ప్రతి వారంలో రెండు గ్రామపంచాయతీలను యంపిడిఓ ఇన్స్‌పెక్షన్ చేయవలసి ఉంటుంది. అదే అదనుగా ఇన్స్‌పెక్షన్ల పేరిట ప్రతి గ్రామ పంచాయతీ నుంచి రూ. 5 వేల నుంచి 10వేల వరకు వసూలు చేస్తున్నారని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆరోపిస్తున్నారు.

**మీర్వికపోతే ఎవరిస్తారు?**

తనకు ఖర్చులు ఉంటాయని, మీరు ఇవ్వకుంటే మరెవరు ఇస్తారని, డబ్బులు లేకుంటే పన్నులు వసూలు చేసి ఇవ్వాలంటు హుకుం జారీ చేస్తున్నారు. అయితే యంపిడిఓకు అప్పజెప్పవలసిన ముడుపులను తన కుటుంబ సభ్యుల పేరిట ఫోన్‌పే ద్వారా వసూలు చేసినట్లు తెలిసింది.

**నీ సంగతి చూస్తా!**

పెద్దేముల్ మండలంలోని 38 గ్రామ పంచాయతీలలో మెజార్టీ శాతం పంచాయతీ కార్యదర్శులు యంపిడిఓ వేధింపులు తట్టుకోలేక సతమతమవుతున్నారు. ఏదైన నాయకుడికి తమ సమస్య చెబితే నాయకుల దగ్గరకు వెళ్తావా నీ సంగతి చెప్తా అని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తున్నారు. జీతాల బిల్లులు, సెలవులు కావాలంటే అమ్యామ్యాలు ఇవ్వవలసిందేనని, ఎవరైన ఎదురు మాట్లాడితే బూతు పురాణం మొదలు పెట్టి పంచాయతీ కార్యదర్శులకు చుక్కలు చూపి స్తున్నారు.

**కార్యదర్శులపై బూతు పురాణం**

పెద్దేముల్ మండల పరిషత్ అధికారి నిత్యం తిరుగుతున్న వాహనంలో డీజిల్ సైతం ఎవరో ఒకరు కొట్టించాల్సిందే. లేదంటే ఆ కార్యదర్శికి ఇబ్బందులు పడక తప్పదు. జేబులో డబ్బులు లేవు అన్నా వినకుండా ఒక సందర్భంలో యంపిడిఓ తన కారు డిజిల్ కోసం పంచా యతీ కార్యదర్శి క్రెడిట్ కార్డు నుంచి వసూలు చేసినట్లు తెలిసింది. డబుల్ మీనింగ్ మాటలతో జీపి కార్యదర్శుల మనోభావాలను కించపరుస్తున్నారని,

మిగతా 2లో

# ఘట్‌కేసర్‌లో అందెశ్రీ ఆఖరి ప్రయాణం






ఘట్‌కేసర్‌లో అందెశ్రీ అంత్యక్రియలకు స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి, నివాళులు అర్పిస్తున్న పాఠశాల విద్యార్థులు

**ఘట్‌కేసర్, నవంబరు 10, ప్రభాతవార్త:** గుండెపోటుతో మృతిచెందిన కవి, రచయిత అందెశ్రీ అంత్యక్రియలు ఘట్‌కేసర్‌లో మంగళవారం అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో అధికారులు మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గర అందెశ్రీ అంత్యక్రియలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సర్వేనంబర్ 579 లోని హెచ్ఎండిఏ ఓఆర్ఆర్ జంక్షన్ ప్రాంతంలో 20 గుంటల స్థలాన్ని అందెశ్రీ పార్థివదేహాన్ని ఖననం చేసి స్మృతివనం ఏర్పాటు చేసేందుకు కేటాయించారు. అందెశ్రీ ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కాలనీలో 348 గజాల స్థలంలో మూడంతస్థుల భవానాన్ని నిర్మిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఆయన ఇంటి వద్ద పారిశుధ్య పనులు చేయించారు. అందెశ్రీ పార్థివదేహాన్ని మంగళవారం ఉదయం నిర్మాణంలో ఉన్న భవనం వద్దకు తీసుకువచ్చి కొద్దిసేపటి తర్వాత ఎమ్మెల్యే క్యాంపాఫీసు దగ్గర అంత్యక్రియల స్థలం వరకు అంతిమయాత్ర నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు పలు వురు మంత్రులు, ఎమ్మెల్యేలు అంత్యక్రియలకు హాజరు కానుం డటంతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేస్తున్నది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారులతో కలిసి అందెశ్రీ సమాధి స్థలాన్ని పరిశీలించారు. జాతీయరహదారి (163) ఔటర్‌రింగ్‌రోడ్డుల మధ్య ఉన్న ఖాళీ స్థలాన్ని అధికారులతో సర్వేచేయించి ఏర్పాట్లపై ఆదేశాలు ఇచ్చారు. అందెశ్రీ అంత్యక్రియలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, ఎన్‌హెచ్ఏఐ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రముఖులు రావడానికి సరైన విధంగా రహదారి వాహనాల రాకపోకలకు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఆయన ఇంటి వద్ద నుంచి కూడా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. యంనంపేట్ రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో ట్రాఫిక్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని సిద్దం చేశారు.

మిగతా 2లో



**అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఏర్పాటు**

**నిర్మాణంలో ఉన్న అందెశ్రీ భవనానికి పార్థివదేహం**

**ఓఆర్ఆర్ జంక్షన్ వద్ద స్మృతివనం కోసం 20 గుంటల స్థలం**

**హాజరుకానున్న సిఎం, పలువురు మంత్రులు**

**భారీ భద్రతా ఏర్పాట్లు**



## మారని తీరు !

**ప్రజావాణికి అధికారులు డుమ్మా**

**అనేక సమస్యలతో సతమతమవుతున్న ప్రజలు**

**నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు స్థానికుల డిమాండ్**

**పెద్దేముల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి స్పందన కరువైంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒకే ఒక్క ఫిర్యాదు రాగా, యంపిడిఓ రతన్‌సింగ్, మండల మహీళా సమాఖ్య సీసీ లక్ష్మన్ మాత్రమే హజరయ్యారు. ప్రజావాణి ప్రారంభమైన గంట తరువాత ఏపిఓ నర్సిములు, ఏపిఎం శివయ్య హజరయ్యారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తున్న, అధికారుల తీరు మారడంలేదు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు హజరు కావాలనే నిబంధనలు ఉన్న సంబందిత అధికారులు వాటిని ఖాతరు చేయడంలేదు. ఫలితంగా ప్రజాసమస్యలను పరిష్కరించడంలో అధికారులు విఫలం కావడంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు ఆందోళన

మిగతా 2లో

## నేటి నుంచి మెథడిస్టు జాతర

**-300 మంది పోలీసులతో బందోబస్తు**

**ధారూరు, నవంబరు 10 ప్రభాతవార్త:** ధారూర్ మెథడిస్టు క్రిస్టియన్ జాతర ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కా నున్నాయి. మండల పరిధిలోని ధారూర్ స్టేషన్, దోర్నాల గ్రామాల మధ్య ఉన్న కాగ్నా నది పక్కన జాతర ప్రాంగణంలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ జాతరకు లక్షలాది మంది క్రిస్టియన్ భక్తులు హాజరై యేసు శిలువ వద్ద ప్రార్థనలు నిర్వహిస్తారు. జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలి వస్తారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక రైళ్లు, బస్సుల ు ఏర్పాటు చేశారు. రోడ్డు మర్గాన కాలినడకన భక్తులు జాతరకు చేరుకుని మొక్కులు తీర్చుకుంటారు. జాతర ఉత్సవాలకు మత గురువులు హాజరై దైవసందేశాల ు బోధించ ు న్నారు. 103వ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఘనంగా నిర్వహించాలని ఉద్దేశంతో నిర్వాహకులు జాతరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు క్రిస్టియన్ కమిటీ మెంబర్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా ప నులు చేపట్టారు.

**-జాతర ఏర్పాటు పూర్తి..**

జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట భద్రత ు ఏర్పాటు చేస్తున్నారు. జాతర ప్రాంగణంలో తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, బ్లేడ్లెట్లు. చెత్తకుండీలు, మెడికల్ క్యాంపు తదితర సౌకర్యాలు పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

# పెండింగ్‌లో ఉంచకండి

**ప్రజావాణి ఫిర్యాదులపై కలెక్టర్ ఆదేశం**

**వికారాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదుల ు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 65 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల ు కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, డిఆర్ఓ మంగీలాల్, ఆర్‌డిఓ వాసు చంద్రలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. పెన్షన్, వ్యవసాయం, గృహ నిర్మాణ శాఖ, భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదుల ు పెండింగ్‌లో ఉంచకుండా సమస్యల ు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొ న్నారు.


ఈవీఎం గోడౌన్ సందర్శించి అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**ఈవీఎం గోడౌన్ సందర్శన**

జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గల ఈవీఎం

మిగతా 2లో

# ఇక పక్కాగా భూముల లెక్క

**నాలుగు గ్రామాల్లో రీ సర్వేకు సన్నాహాలు**

**త్వరలోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**కోట్‌పల్లి, నవంబరు, 10, ప్రభాతవార్త;** భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా భూముల లెక్క తేల్చేందుకు సిద్ధమవుతుంది. ఇప్పటికే వికారాబాద్ జిల్లాలోని కోట్‌పల్లి మండలంలోని ఏ గ్రామంలో... రీ సర్వే నిర్వహిస్తున్నారనే విషయంలో గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయగా ..త్వరలోనే రెండోసారి నోటిఫికేషన్ జారీ చేసి సర్వే పనులను మొదలు పట్టనున్నారు. అయితే కోట్‌పల్లి మండలంలోని 4, గ్రామాలను గుర్తించారు. అదే విధంగా రైతుల భూ సర్వే చేసెందుకు ఎంపీక చేశారు. ఎంపిక చేసిన గ్రామాల్లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకుని సర్వే చేసి మ్యాప్‌లతో సహ కొత్త రికార్డులను రూపొందించనున్నారు.

**ఏయే గ్రామాలల్లో అంటే....**

వికారాబాద్ జిల్లాలోని కోట్‌పల్లి మండలంలోని రీ సర్వేకు 4, గ్రామాలను ఎంపిక చేశారు. ఇందులో మోత్కుపల్లి, బార్వాద్, కోట్‌పల్లి, ఇందోల్, గ్రామాలల్లో సర్వే చేపట్టనున్నారు. దీనికి సంబంధించి గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూములు, పట్టా భూములు, ఇతరత్రా భూములను సర్వే చేసి సమగ్ర నివేదికను తయారు చేయనున్నారు. ఈ సర్వే రైతులకు సంబంధించి భూమి ఎవరి అధీనంలో ఉంది...సర్వే నెంబరు..డివిజన్ నంబరు సరైనదేనా..కాదా వాటి హద్దులు అన్ని కుడా సర్వే చేసి అన్ని కోణాల్లో వివరాలు సేకరిస్తారు. తద్వారా భూమి హక్కులను నిర్దారణ పూర్తి చేసి రైతుల వివరాల ఆధారంగా భూధార్ కార్డును అందజేస్తారు.ప్రతి కమతానికి యూనిక్ ఐడీ నంబరు ఇవ్వాలని ఇప్పటికే కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలను దృష్టిలో పెట్టుకుని భూధార్ కార్డులను ఇచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సర్వే రికార్డులో ఉన్న వివరాలు, ఆర్ఓఆర్‌లో ఉన్న

మిగతా 2లో



## కొనుగోలు కేంద్రాల్లో వసతులు కల్పించాలి

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**

**వికారాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త :** పంటల కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైద్రాబాద్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరఫరాల, సహకార, సంబంధిత అధికారులతో ధాన్యం,కాటన్, సోయా, కొ నుగోళ్ల కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రృతీక్ జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం, పత్తి, సోయా, తదితర కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పిస్తూ చర్యలు తీసుకోవాలని, కేంద్రాలు ప్రారంభించాలని తెలిపారు. కొనుగోలు

మిగతా 2లో

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టండి


కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియల దృశ్యం

### ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి ..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 10, ప్రభాతవార్త** : ప్రజావాణిలో అందిన ధరఖాస్తులను సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలు ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 109ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగ కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకోవటానికి వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎలాంటి జాప్యం లేకుండ ధరఖాస్తులను పరిష్కరించాలన్నారు. తిరస్కరించే ధరఖాస్తులకు గల కారణాలు కూడ తప్పనిసరిగా ఆర్జీదారునకు తెలియజేయాలన్నారు. స్వీకరించిన ధరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల చెరనుండి ప్రభుత్వ భూమికి విముక్తి

### పైప్‌లైన్ పనులు నిలిపివేత, బోర్డు ఏర్పాటు
### బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు
### తహసిల్దార్ కె. గౌతమ్ కుమార్



**మొయినాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త** : ప్రభుత్వ భూమిని అక్రమించిన కబ్జాదారుల చెరనుండి విడిపించి ప్రభుత్వ భూమి సూచిక బోర్డును ఏర్పాటుచేసిన మొయినాబాద్ మండల తహాసిల్దార్ కె.గౌతమ్ కుమార్, మొయినాబాద్ మండలంలోని అమ్డాపూర్ గ్రామ రెవెన్యూలోని సర్వేనెం:33 సుమారు 25 గుంటల ప్రభుత్వ భూమిని పక్కనే ఉన్నటువంటి వ్యక్తి కబ్జాచేసి తన భూమిలో కలుపుకోని పైప్‌లైన్ వేయడం జరుగుతుందని గ్రామస్థుల పిర్యాదు మేరకు తహసిల్దార్ గౌతమ్ కుమార్ సోమవారం తన రెవెన్యూ సిబ్బందితో కలిసి కబ్జాజరుగుతున్న భూమిని పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేసారు, సర్వేచేసి పూర్తిగా విచారణ జరిపి అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎమ్మార్వో తెలిపారు, అనంతరం అట్టి భూమికి ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటుచేశారు, ప్రభుత్వ భూములను ఎవ్వరు కబ్జా చేసిన కఠిన చర్యలు తప్పవని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యాక్రమంలో తహాసీల్దార్ గౌతమ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, సర్వేయర్ జలజా, జీపివో రాజేశ్వర్, రెవెన్యూ సిబ్బంది తధితరులు పాల్గొన్నారు.

# జీవో 34 అమలు అయ్యేలా చూడాలి

### కలెక్టర్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేసిన ఎన్పిఆర్డి




కలెక్టరేట్ వద్ద ధర్నాలలో పాల్గొన్న దివ్యాంగులు

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త** :వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా మార్చాలని, జీవో 34 అమలు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జేర్కొని రాజు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి కి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022 డిసెంబర్ 2న విడుదల చేసిన జీవో నెం.34 ప్రకారం వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా, శిశు సంక్షేమ శాఖ నుండి వేరు చేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటు చేయాలని నిర్ణయించినప్పటికీ, ఇప్పటివరకు ఆ ఉత్తర్వులు అమల్లోకి రాకపోవడంపై వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి వికలాంగుల సంక్షేమానికి సంబంధించిన జీవో 34ను వెంటనే అమలు చేయండి అని డిమాండ్ చేశారు.జీవో 34 ప్రకారం మహిళా, శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న వికలాంగుల సంక్షేమ శాఖను తిరిగి వేరు చేసి, ప్రతి జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్ (వికలాంగుల సంక్షేమం) పదవిని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతే కాకుండా, శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని సర్దుబాటు చేసి ప్రత్యేకంగా వికలాంగుల సేవా కేంద్రాల ద్వారా కార్యక్రమాలు అమలు చేయాలని కూడా ఆ జీవోలో పేర్కొంది.అయితే మూడు సంవత్సరాలు గడిచినా జీవో అమలు కావడం లేదని, దానివల్ల జిల్లాల స్థాయిలో వికలాంగుల సంక్షేమ కార్యక్రమాలు తీవ్రంగా నష్టపోతున్నాయని వేదిక నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం జీవో ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా, దానిని అమలు చేయకపోవడం వికలాంగుల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది. ప్రతి జిల్లాలో ప్రత్యేక శాఖ ఉంటేనే సేవలు సమర్థవంతంగా అందుతాయి. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ కూడా ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేస్తూ...జీవో 34 అమలుతో ప్రతి జిల్లాలో వికలాంగుల సమస్యలు త్వరగా పరిష్కరించబడతాయి. ప్రత్యేక శాఖ ఏర్పాటుతో పింఛన్లు, ఉపాధి పథకాలు, పునరావాస కార్యక్రమాలు సమర్థవంతంగా సాగుతాయి. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా జీవో అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది.వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక మానిటరింగ్ మెకానిజం ఉండాలి. జీవో 34 అమలవడం ఆ దిశగా ఒక ముందడుగు అవుతుంది. అందుకే ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని అమలులోకి తేవాలని తెలిపారు.ధర్నాలో వికలాంగుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ సంస్థల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శంకరన్నతో కలిసి పని చేస్తాం


బర్కకృష్ణ

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త** : బడుగు బలహీన వర్గాల నాయకుడిగా, శ్రమ కసి పట్టుదల నుండి రాజకీయ నాయకుడిగా ఎదిగి నేడు రాష్ట్రస్థాయి రాజకీయాల్లో ఎదుగుతూ ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న బీసీ ముద్దుబిడ్డ వీర్లపల్లి శంకరన్న అని బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పేర్కొన్నారు. కాంగ్రెస్ మహిళా రాష్ట్ర కార్యదర్శి నాగమణి బిసి సేనపై చేసిన వ్యాఖ్యలపై జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ వెంటనే స్పందించారు. బిసి సేన సమావేశం సందర్భంగా మహిళా నాయకురాలు తమ సంఘానికి చెందిన ప్యాట జయశ్రీ ఎమ్మెల్యే శంకర్ పై చేసిన కొన్ని వ్యాఖ్యలు అభ్యంతరకరమైనవని అది చిన్న పొరపాటుగా భావించాలని బర్క కృష్ణ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి ప్రస్తావన లేకుండా అందరం కలిసికట్టుగా బీసీ వర్గాల బలోపేతానికి సహకరిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

## ఇక భరించలేం సార్

(మొదటి పేజీ తరువాయి)

జీపి కార్యదర్శుల మనోభావాలను కించపరుస్తున్నారని, ఈ యంపిడిఓ ఉంటే తాము విధులు నిర్వహించలేమని, అవసరమైతే మూకుమ్మడి సెలవులు తీసుకునేందుకు సిద్ధమేనని అంటున్నారు. ప్రతి పని విషయంలో అవి సక్రమంగా లేవు, ఇవి సక్రమంగా లేవు అంటు కొర్రీలు పెడుతున్నారని, డబ్బులు ఇవ్వాలే లేదంటే సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. మారెపల్లితాండా చౌరాస్తాలో ప్రధాన రొడ్డు పక్కన నిరుపేదలు బతుకు దెరువు కోసం డబ్బాలు వేసుకుంటే వారి దగ్గర డబ్బులు వసూలు చేసి ఇవ్వాలంటు యంపిడిఓ టార్చర్‌కు గురిచేస్తున్నారని అరోపిస్తున్నారు. ఈ యంపిడిఓ ఆగడాలు ఇక తాము భరించలేమని, త్వరలో తాండూరు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను మొరపెట్టుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. యంపిడిఓ వివరణ : – ఇన్స్‌పెక్షన్ల పేరిట పంచాయతీ కార్యదర్శుల దగ్గర డబ్బులు తీసుకుంటున్నారని యంపిడిఓ రతన్‌సింగ్‌ను వివరణ కోరగా, నేను ఎవరిదగ్గర డబ్బులు అడుగలేదని, ఎవరిని బెదిరించలేదని, గ్రామ పంచాయతీలలో డబ్బులు లేవు, ఉన్న గ్రామపంచాయతీలలోనే ఇబ్బందులు ఉన్నాయని, ఎవరితాడబ్బులు తీసుకుంటాము ఎవరిస్తారు, ఖర్చుల కోసం తమ జీతాల నుంచే ఖర్చు పెట్టుకుంటున్నామని, వారు చెప్పినవి ఆరోపణలేనని వివరణ ఇచ్చారు.

## గ్యాంగ్‌మెన్లు కనుమరుగు

(మొదటి పేజీ తరువాయి)

వయోభారం వల్ల వారు కష్టమైన పనులు చేయడం లేదు. వారు కూడా పదవి విరమణకు చేరువగా ఉన్నారు. ఈ మిగిలిపోయిన 20 మంది గ్యాంగ్‌మెన్లు రిటైర్డ్ అయితే ఆఫీసుల్లో ఇంజనీర్ల పనులు స్వంతంగా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అనుకుంటున్నారు. ప్రైవేట్ వ్యక్తులను నియమించుకున్నా ఇంజనీర్లు సొంత జేబుల్లోంచి జీతాలు ఇవ్వాల్సి ఉంటుంది. బడా కాంట్రాక్టర్లు కూడా పనుల్లేక ఆఫీసుల వైపు రావడమే మానేశారని తెలిసింది. పంచాయత్‌రాజ్ ఇంజనీరింగ్ విభాగంలో కూడా దాదాపు ఇదే పరిస్థితి ఏర్పడింది. గ్యాంగ్‌మెన్ల నియమిస్తే ఎప్పటికప్పుడు రోడ్లను బాగు చేసేందుకు వీలవుతుంది. ఇప్పటికే జిల్లాలో నిత్యం రోడ్డు ప్రమాదాలు ఆందోళన కల్గిస్తున్నాయి. చిన్నచిన్న గుంతలే ప్రమాదాలకు దారి తీస్తున్నాయని డ్రైవర్లు అంటున్నారు. వాటిని మరమ్మతు చేయడంలో అధికారులు నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. గ్యాంగ్‌మెన్లను నియమించి పాత వ్యవస్థను పునరుద్ధరించాలని వాహనదారులు, గ్రామీణ ప్రాంత మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ఘట్‌కేసర్‌లో అందెశ్రీ ఆఖరి ప్రయాణం

మొదటి పేజీ తరువాయి)

ప్రముఖుల వాహనాలు ఓఆర్‌ఆర్‌ను నుంచి హైవే మీదుగా అంత్యక్రియల స్థలానికి వచ్చేలా రోడ్డును ఏర్పాటు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, డిసిపి పద్మజారెడ్డి, కీసర ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఘట్‌కేసర్ తహాశీల్దార్ భీమర్తి చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్, ఇన్‌స్పెక్టర్ ఎం.బాలస్వామి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాయక్, నాయబ్ తహాశీల్దార్ రాజేందర్, గిర్దావర్లు సాయిరాం, కావ్య, సర్వేయర్ రూప, ఎస్ఐ శేఖర్, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఉన్నారు.


గిర్మాపూర్ పాఠశాలలో అందెశ్రీకి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## అందెశ్రీకి ఘన నివాళి

**మేడ్చల్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందె శ్రీ అకస్మిక మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ మేడ్చల్ మున్సిపల్ పరిధి గిర్మాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ సాహితీ రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, తెలంగాణ పోరాటంలో ప్రజా నాయకుడిగా సహజ కవిగా ఆయన చేపట్టిన పాత్ర గొప్పదని వివరించారు. ఆయన చేసిన సాహితీ సేవకు కాకతీయ యూనివర్సిటీ అందెశ్రీకి గౌరవ డాక్టరేట్ ఇచ్చి సన్మానించిందని విద్యార్థులకు తెలిపారు. ఆయన మృతి తెలంగాణ సాహిత్యానికి తీరనిలోటని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, జనార్ధన్, ఉదయ్ శ్రీ, చరిత, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అందెశ్రీ సేవలను ప్రభుత్వం గుర్తించాలి

..మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కెవిఎం వెంకట్

**పెద్దేముల్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ గీతంతో ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన డాక్టర్ అందె శ్రీ మరణం తీరని లోటని, ఆయన చేసినసేవలను ప్రభుత్వం గుర్తించాలని కవయిత్రి మొల్ల కళావేదిక ఫౌండర్ అధ్యక్షులు కెవిఎం వెంకట్ అన్నారు. అందె శ్రీ మరణం పట్ల సోమవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ జ్యోతిరావు పూలే పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ అందె శ్రీ ఆశయాలను విద్యార్థులు ముందుకు తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షియూష్,ఉపాధ్యాయ బృందం రజియా సుల్తానా, రమేష్, వేణుగోపాల్, రాములు, నగేష్, యాదయ్య, శంకర్, రాజు, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంతో అందెశ్రీకి అశృనివాళి

**దౌల్తాబాద్,నవంబరు 10, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని యాంకి గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు సున్నపు అశోక్ ప్రజాకవి అందెశ్రీ స్మృతిలో కాగితంపై ఆ ప్రజాకవి చిత్రాన్ని గీసి అతడికి చిత్రలేఖనంతో ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



**మాయమై పోతున్నడమ్మా**
**మనిషన్నవాడు**
**కొమ్మ చెక్కితే బొమ్మరా**
**కొలిసి మొక్కితే అమ్మారా**


చిత్రకారుడు సున్నపు అశోక్

..అంటూ మానవ సంబంధాల గురించి చెప్పి,'జయజయహే తెలంగాణ' అంటూ తెలంగాణ రాష్ట్ర విశిష్టతను,సంస్కృతిని ఎలుగెత్తి చాటిన రాష్ట్రగీత రూపకర్త అందెశ్రీ అని తన అకాల మరణం తీరనిలోటని అన్నారు.ఈ సందర్భంగా అందెశ్రీ స్మృతిలో కాగితంపై ఆ ప్రజాకవి చిత్రాన్ని గీసి అతడికి చిత్రలేఖనంతో ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు.

## అందెశ్రీ ఆకస్మిక మరణం బాధాకరం

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**కేశంపేట ,నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ రచయిత అందెశ్రీ ఆకస్మిక మరణం ఎంతో బాధాకరమని కేశంపేట తాజా మజామజా జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాహితీ లోకానికి ఇది తీరని లోటన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన రాసిన గీతం జయ జయ హే తెలంగాణ గీతం తెలంగాణ ప్రజలలో చైతన్యాన్ని రగిలించి, అందరినీ ఒక్కతాటి మీదకు తీసుకువచ్చింది. ఆయన సాహితీ కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర గీతంగా జయ జయ హే తెలంగాణ ప్రకటించిన రోజున అందెశ్రీ గారి కళ్లలో కనిపించిన ఆనందం, ఉద్విగ్నత నేటికీ తారసపడుతోంది. సాహితీ వనంలో మహావటవృక్షం కూలిపోయినంత బాధ ఈ రోజు మనందరిదని. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు విశాల శ్రవణ్ రెడ్డి తెలిపారు.


కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

## అందెశ్రీ రచన విధానం అద్వితీయం

మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్‌రెడ్డి


**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త:** కవి అందెశ్రీ తన సాహితీ సౌందర్యంతో తన రచనలను మిళితం చేసిన విధానం అద్వితీయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి కొనియాడారు .ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతిపై ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణకు రాష్ట్ర గీతాన్ని అందించిన డాక్టర్ అందెశ్రీ మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని తెలిపారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటని చెప్పుకొచ్చారు. అందెశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు.



నవీన్ రెడ్డి, ఎమ్మెల్సీ, మహబూబ్ నగర్

## నేలకొరిగిన సాహితీ శిఖరం

షాద్‌నగర్ ఎమ్మెల్యే, జెఎసి నాయకులు

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త** : ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ ఆకస్మిక మృతి పట్ల షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ షాద్‌నగర్ తాలూకా నియోజకవర్గం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.





తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణను రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందని గుర్తుచేశారు.

## ఇక పక్కాగా భూముల లెక్క

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు క్షేత్రస్థాయిలో పరిస్థితులను దృష్టిలో పెట్టుకోని తొలత తాత్కాలిక భూధార్ కార్డులు ఇచ్చి రీ సర్వే పూర్తి చేసిన తరువాత శాశ్వత కార్డులు ఇవ్వనున్నారు, అత్యంత కచ్చితత్వంతో...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు అధునిక టెక్నాలజీని వినియోగించనున్నారు. డీజీపీఎస్ (డిఫరెన్షియల్ గ్లోబల్ పోజీషన్ సిస్టం) ద్వారా ఈ సర్వే చేపట్టనున్నారు. ప్రస్తుతం ఉన్న రెవెన్యూ రికార్డుల ప్రకారం హద్దులను నిర్ణయిస్తారు. ఒక్కో సర్వే నెంబరు డిజిటల్ సర్వే నిర్వహిస్తారు. ఆ తరువాత సర్వే నెంబర్లలో రైతుల వారిగా విస్తీర్ణం ప్రకారం హద్దులు నిర్ణయిస్తారు. అక్షాంశాలు, రేఖాంశాల వారిగా జియో ఇన్ఫర్మేషన్ సిస్టంకు అనుసంధానం చేస్తారు. డీజీపీఎస్ ద్వారా నిర్వహించే ఈ సర్వే కచ్చితత్వం ఎక్కువగా ఉంటుంది భూ సర్వే నిర్వహించే సమయంలో హద్దులను నిర్ధారించే సమయంలో రైతులకు నోటీసులు జారీ చేయనున్నారు. భూములకు సంబంధించి పట్టాదారులు, రిజిస్ట్రేషన్ దారులు సర్వే సమయంలో హాజరు కావాల్సి ఉంటుంది. సర్వే పూర్తయిన తరువాత అయా గ్రామాల్లో రైతుల నుంచి ఆక్షేపణలను స్వీకరిస్తారు. రైతులకు ఎలాంటి అభ్యంతరం లేకపోతేనే మ్యాప్‌లతో సహ కొత్త రికార్డులు రూపొందించనున్నారు,

**అన్నింటినీ సరిచేసేందుకే....భూ సర్వే తహశీల్దార్ శ్రీనివాస్, కోట్‌పల్లి,** భూముల సర్వే జరిగి చాలా సంవత్సరాలు కావొస్తుండడంతో క్షేత్రస్థాయిలో భూమికి, రికార్డుల్లో భూమికి చాలా వ్యత్యాసం ఉంటుంది. వీటన్నింటని సరి చేసేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీ సర్వే చేపట్టనుంది. ఈ సర్వే అధునిక పరికరాలతో ఈ సర్వే చేపడుతున్నందున భూముల లెక్కలు పక్కాగా ఉంటాయి. రైతులు అందరు సర్వేకు సహకరించాలి,

## కలెక్టరేట్ వద్ద అన్నదానం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 10, ప్రభాతవార్త** : తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ గేట్ ముందు ప్రజావాణి కోసం వచ్చే ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని రైతు పరిరక్షణ సమితి వారు నిర్వహించారు. సోమవారం సామాజిక కార్యకర్త కొమ్మరాజు వెంకటేశ్ అన్నదాన కార్యక్రమానికి ఆర్థికంగా సహకరించారన్నారు. తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది తమ సమస్యలను విన్నవించుకోవటానికి వస్తారని, వారి కోసం సంస్థ నుంచి ఎంతో కొంత సహకారం అందించాలని ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి మొదటి సోమవారం కన్నా రెండవ ఈ సోమవారం ప్రజలు అధికంగా వచ్చారని దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే మరింత ఎక్కువ మందికి తమ సంస్థ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.

## మారని తీరు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తంచేస్తున్నారు. ఏ అధికారులు ఎప్పుడు వస్తున్నారో ఎప్పుడు వెళుతున్నారో అర్థంకాక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆయా గ్రామాల నుంచి వ్యయ ప్రయాసాలకు ఒనర్చి ప్రజావాణిలో పిర్యాదు చేసేందుకు వచ్చిన ఆయా శాఖల అధికారులు లేకపోవడంతో ప్రజలు నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి మూడు, నాలుగు శాఖల అధికారులు మాత్రమే హాజరవుతున్నారని, హాజరు కాని అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజావాణి పట్ల నిర్లక్షం వహిస్తున్న ఆయా శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు.

## పెండింగ్‌లో ఉంచకండి

(మొదటి పేజీ తరువాయి)

గోడౌన్‌ను కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీల్‌ను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి. ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరు ను తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరు ను పరిశీలించారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకాలు చేశారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్‌హోలి, సంబంధిత అధికారులు ఉన్నారు.



## ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్,నవంబరు 10, ప్రభాతవార్త** : ఎదల కళ్ళలో సొంత ఇంటి కల నెరవేరిన ఆనందాన్ని చూస్తుంటే ఎంతో ముచ్చట వేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వ విజయంగా భావిస్తున్నామని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ 4వ వార్డులోని రాంనగర్ కాలనీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకల్ల చెన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర స్థానిక నాయకులు ఆయన వెంట హాజరయ్యారు. డి.రమణ దేవి దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పట్టణ నాయకులతో కలిసి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ రిబ్బన్ కట్ చేసి లాంచనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బట్టలు సంప్రదాయపద్ధంగా పెట్టారు. స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. షాద్ నగర్ నియోజకవర్గంలోని షాద్ నగర్. మున్సిపాలిటీ 4వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష ్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.

# మరక మాసిపోయేలా అభివృద్ధి దిశగా..

**లగచర్ల ఘటనకు నేటితో ఏడాది...**
**-ఫార్మా విలేజ్ ఏర్పాటంటూ భూ సేకరణకు మొదట నోటిఫికేషన్..**
**-భూములు ఇవ్వబోమంటూ రైతుల నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు..**
**-రైతులకు మద్దతు పలికిన ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ, కమ్యూనిస్టులు, బిజెపి, ప్రజాసంఘాలు...**
**-గత యేడాది నవంబర్ 11న ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన అధికారులపై రైతుల ఆగ్రహం**





అధికారులపై దాడీ చేస్తున్న గ్రామస్తులు,లగచర్ల గ్రామం బోర్డు

**దుద్యాల్, నవంబరు 10, ప్రభాతవార్త** : ఏడాది క్రితం వరకు లగచర్ల పేరు అంతగా ప్రాచుర్యంలో లేదు. 2024 నవంబరు 11న జరిగిన ఓ సంఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఏడాది క్రితం ఏం జరిగిన సంఘటనను గుర్తు చేస్తూ ప్రత్యేక కథనం..ఫార్మాసిటీ ఏర్పాటుకు భూములు ఇవ్వబోమంటూ రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు.


ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చి ఐఎఎస్ అధికారుల బృందంపై బాధిత రైతులు, గ్రామస్తులు దాడులకు పాల్పడ్డారు. లగచర్ల, హాకీంపేట్, పోలేపల్లి, పులిచర్లకుంట తండా, రోటిబండా తండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టర్, తాండూరు సబ్జెకలెక్టర్, కొడంగల్ అభివృద్ధి సంస్థ ప్రత్యేకాధికారి, జేసీ, ఆర్డీవో, ఎమ్మార్వో తదితర అధికారులపై విరుచుకుపడ్డారు. అధికారుల కార్ల ు ధ్వంసం చేశారు. చాలామంది అధికారులు తీవ్రగాయాల పాలైనారు. వారిని ఆసుపత్రులకు తరలించారు. ఈ సంఘటనకు బాధ్యున్ని చేస్తూ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, రైతులు, పలువురు గ్రామస్తుల ు రిమాండ్ కు తరలించారు.

సుమారు నెల రోజులపాటు ఆయా గ్రామాల్లో యువకులు అజ్ఞాతంలో గడిపారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు మాత్రమే భయం భయంగా ఊళ్లో గడిపారు. ఈ సంఘటన సంచలనం సృష్టించింది. ఏడాది కాలంలో కలెక్టర్ ఇతర అధికారులు పలుమార్లు రైతులతో సమావేశమయ్యారు. ఎకరాకు 20 లక్షల నష్టపరిహారం, ఎకరాకు 150 గజాల లెక్కన డిటిసిపి లేఅవుట్ తో ఇంటి స్థలం, ఇంటికొక అవుట్ సోర్సింగ్ ఉద్యోగం వంటి పలు హామీలతో నేటికీ దాదాపుగా భూ సేకరణ చివరి దశకు చేరుకుంది. భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం డబ్బులకు సంబంధించిన చెక్కులు వెంటనే జారీ చేశారు. 100 ఎకరాలలో ప్లాట్లు ఏర్పాటుకు ప నులు చకచకా జరుగుతున్నాయి. త్వరలోనే రైతులకు ఇళ్ల పట్టాల పత్రాలు అందిస్తామని అధికారులు తెలిపారు.


బాధిత రైతులను పరామర్శిస్తున్న ఎస్టీ కమీషన్ సభ్యులు

యేడాది తిరగక ముందే ఊహించని విధంగా లగచర్ల రూపురేఖలు మార్చే పనిలో ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిమగ్నమైనారు, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని దుద్యాల్ మండలంలో లగచర్ల, హకీంపేట్ పరిసరాలలో అనేక వసతులు కల్పిస్తున్నారు. హకీంపేట్ లోని 252 సర్వే నెంబర్ లో 224 ఎకరాల భూమిని ఎడ్యుకేషన్ హబ్ కొరకు కేటాయించారు.

ఇక్కడ సమీకృత భవనాలు, ఏటీసీ సెంటర్ ఇంటర్ ఐటిఐ పాలిటెక్నిక్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, పశు వైద్య కళాశాల, మెడికల్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ ల ు ఏర్పాటు చేయ ున్నారు. 360 కోట్లతో పశువైద్య కళాశాల నిర్మాణం కొరకు 45 ఎకరాల భూమిని భారత పశు వైద్య మండలికి కేటాయించారు. గత నెలలో కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేత ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రం (ఏటిసి) నిర్మాణంకు భూమి పూజ చేశారు. రూ 300 కోట్లతో రోడ్లు అంగన్వాడి భవనాలు, సమీకృత భవనాలు, ఇంటర్, ఐటిఐ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు నిర్మించ ున్నారు.


సంబంధిత రైతులకోసం కెటాయించిన ఇండ్ల స్థలాలు

**-మండల కేంద్రం ప్రజల అసంతృప్తి..**
దుద్యాల్ మండల కేంద్రం అయినప్పటికీ జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఏటీసీ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటివి హాకీంపేట్ కి తరలించడంతో మండల ప్రజలు నిరాశకు గురయ్యారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని అభివృద్ధి ఒకే చోట కాకుండా మండల కేంద్రంలో సైతం ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలంటూ నిరసన తెలిపారు. పోలీస్ స్టేషన్ సైతం హకీంపేట్ లో ఏర్పాటు చేస్తున్నారని భవిష్యత్తులో మండల కేంద్రం సైతం మార్చే అవకాశాలు ఉన్నాయని మండల కేంద్ర ప్రజలు చర్చించుకుంటున్నారు.



సిఎం రేవంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డిలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

దుద్యాల్ లో 8.5 కోట్లతో నిర్మాణం చేపట్టిన మండల సమీకృత భవనాల నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ధాన్యం నిల్వ గోదాం ఏర్పాటుకు ఇదివరకే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ కి 10 ఎకరాల భూమిని కేటాయించారు. ఏది ఏమైనాప్పటికీ సంచలన దాడుల మరకల ు చెరిపేసేలా దుద్యాల్ మండల అభివృద్ధికి ప్రగతి కాంతులకు వ్యూహ రచన జరుగుతున్నట్టు స్పష్టమవుతుంది.

**-శంషాబాద్ టు లగచర్ల ఫోర్ లైన్ రోడ్..**
క్యారిడార్ కు అ నుసంధానంగా శంషాబాద్ నుండి రాకంచెర్ల ఇండస్ట్రియల్ పార్కుకు అ ుసంధానం చేస్తూ హకీంపేట్ ఇండస్ట్రియల్ క్యారిడార్ మీదుగా చంద్రవంచ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేయుటకు సర్వే కొనసాగుతున్నట్లు సమాచారం. 100 కిలోమీటర్ల పొడవునా ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణానికి 1000 కోట్లకు పైగా అంచనా వ్యయం ఉన్నట్లు సమాచారం. రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు 20 లక్షల పరిహారం నిర్ణయించారు.చరిత్రలో నిలిచిపోయేట్లు లగచర్ల పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని స్పష్టమవుతుంది.



వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకుడు పత్యానాయక్

## పత్తి కొనుగోలుపై ఆంక్షలు ఎత్తివేయాలి

**-నేనావత్ పత్యానాయక్**

**ఆమనగల్లు, నవంబరు 10, ప్రభాతవార్త:** పత్తి కొనుగోలుపై సిసిఐ అవలంబిస్తున్న ఆంక్షలు రైతుల పాలిట శాపంగా మారాయని బిఆర్ఎస్ పార్టీ ఆమనగల్లు పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే తీసుకుంటామని నిబంధనలు పెట్టడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళారి వ్యవస్థను ప్రోత్సహించడానికేనని ఆయన విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పత్యానాయక్ నేతృత్వంలో సోమవారం ఆ పార్టీ శ్రేణులు, పత్తి రైతులు సి సి ఐ పెట్టిన ఆంక్షలను నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. ఆమనగల్లు మార్కెట్ యార్డ్ కార్యాలయం, ఆకుతోటపల్లి పత్తి మిల్లు సి సి ఐ కేంద్రం వద్ద ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పత్యానాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాలకు తిలోదకాలిస్తున్నాయని ఆరోపించారు. సి సి ఐ అవలం బిస్తున్న ఆంక్షలతో రైతులు ఇబ్బంది లకు గురవుతున్నా ప్రభుత్వాలు మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దళారి వ్యవస్థను పెంచిపోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను త్వరలోనే రైతులు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎకరాకు ఏడు క్వింటాళ్లు కొనుగోలుపై రైతులు మనోవేదనకు గురవుతున్నారని పత్యానాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో పంటలకు తేమశాతం గురై రైతులు దిగులు చెందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం లెక్కిస్తున్న 12 శాతం ఉన్న తేమశాతాన్ని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. వ్యయ ప్రయాసాలకు లోనై పత్తిని పండిస్తే, ఎన్నడూ లేని విధంగా పత్తి కొనుగోలుపై ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు. ప్రస్తుత నిబంధనలు పత్తి రైతులకు భారంగా తయారయిందని ఆరోపించారు. అనంతరం సిసిఐ నిర్వహకుడికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సరిత పంతునాయక్, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్, ఏఎంసి మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గన్య నాయక్, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు లండం యాదయ్య, రంగయ్య, వరికుప్పల గణేష్, మహేష్ నేత, పంతు నాయక్, సోమ్లా నాయక్, నరేందర్ రెడ్డి, వెంకటయ్య, మహేష్, గణేష్ నాయక్, రైతులు,రాములు, రాజు, జంగమ్మ, అలివేలు, లక్ష్మ్మి, కృష్ణయ్య, శివ, మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వానరునికి అంతిమ సంస్కారాలు



పూజలతో కోతికి అంతిమసంస్కారాలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, నవంబరు10, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన వానరునికి అంతిమ సంస్కారాలు చేసిన ఘటన ఆమనగల్లులో జరిగింది. ఆమ నగల్లు-మాడుగుల రోడ్డు సమీపంలోని అంతిరింతర కొండగల ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం సమీపంలో సోమవారం కోతి రోడ్డు ప్రమాదానికి గురైంది. అక్కడే ఉన్న ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంటనే గాయపడిన కోతిని పశువైద్యశాలకు తీసుకెళ్లారు. కానీ అది అప్పటికే చనిపోయింది. దీంతో ఆలయ సమీపంలోని కొండ ప్రాంతంలో నేలను తవ్వి పూజలతో అంతిమ సంస్కారాలు చేశారు. కోతికి జరిపిన అంతిమ సంస్కారాలు ఆలయ కమిటీ సభ్యులు చూపిన మానవత్వాన్ని, ఆధ్యాత్మిక ధోరణిని కొనియాడారు.

## పదవికి అన్ని విధాల న్యాయం చేస్తా

**స్వర్ణకారుల సంఘం డివిజన్ ఇంచార్జీగా బ్రహ్మంచారి**

**ఆమనగల్లు, నవంబరు10, ప్రభాతవార్త:** ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాల డివిజన్ స్వర్ణకారుల సంఘం ఇంచార్జీ బాధ్యులుగా పోలోజు బ్రహ్మంచారి నియమితులయ్యారు. సోమవారం రంగారెడ్డి జిల్లా స్వర్ణకారుల సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా ఆమనగల్లు పట్టణానికి చెందిన పోలోజు బ్రహ్మంచారిని డివిజన్ ఇంఛార్జీగా ఎన్నుకున్నారు. ఆమనగల్లు స్వర్ణకారుల సంఘంలో బ్రహ్మం చురుకైన పాత్ర పోషిస్తుండడంతో ఆయన పనితీరును పరిగణలోకి తీసుకుని పదవిని అప్పగించినట్లు స్వర్ణకారులు తెలిపారు. రాష్ట్ర, జిల్లా బాధ్యుల నుండి ఆయన నియామకపు పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా పోలోజు బ్రహ్మంచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు అప్పగించిన పదవికి అన్ని విధాల న్యాయం చేస్తానని అన్నారు. నా ఎంపికకు సహకరించిన ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి మండలాల స్వర్ణకారుల సంఘం, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లేడు చౌదరి గూడెం, నవంబర్ 10, ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు రైతులు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని కాస్లా బాద్ గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామానికి సంబంధించిన అనేక పనులు ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. గ్రామంలోని రైతులు తమ పొలాల్లో పనులు చేయించుకోవాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా పనులు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఐదు ఎకరాల లోపు భూమి గల రైతులు తమ పొలాల్లో పనులు చేసుకోవచ్చున్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రైతుల తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్ కుమార్




పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను తిరిగి అందజేస్తున్న సిఐ

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**ధారూరు, నవంబరు 10, ప్రభాతవార్త:** ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 9 మంది సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోయిన ఫోన్‌లు గుర్తించి సోమవారం బాధితునికి సిఐ రఘురాం అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, ఎవరైనా తమ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, దీనిని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సున్నం రాఘవేందర్, కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.

## దౌల్తాబాద్ పిహెచ్‌సీలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**-డాక్టర్.అమూల్య ప్రియదర్శిని**



మండల వైద్యాధికారిని డాక్టర్.అమూల్య ప్రియదర్శిని

**దౌల్తాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** జిల్లా అంధత్వ నివారణ సంస్థ (డిఆర్‌డిఎ/సెర్ప్),(డిఎం, హెచ్‌ఓ) వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం నేడు అనగా మంగళవారంరోజు దౌల్తాబాద్ పిహెచ్‌సి ఆవరణలో నిర్వహిస్తున్నట్లు పిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్.అమూల్య ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్ శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి క్యాంప్‌లో కంటి చూపు లేని వారికి హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేసి మళ్ళీ తీసుకురావడం జరుగుతుందని, ఇట్టి క్యాంప్‌కి వచ్చేవారు ఆధార్‌కార్డు జిరాక్స్, దీర్ఘకాలికంగా ఏమైనా మందులు వాడుతున్నట్లయితే ఆ మందుల స్లిప్ కూడా తీసుకురావాలన్నారు .కావున దౌల్తాబాద్, పరిసర గ్రామాల ప్రజలు

# తాగు నీటి సమస్యను పరిష్కరించండి

**కలెక్టర్‌కు బిజెపి నాయకుల వినతి**



ప్రజా దర్బార్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**మేడ్చల్, నవంబరు 10, ప్రభాతవార్త:** మేడ్చల్‌లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ముఖ్య నాయకులు సోమవారం ప్రజాదర్బార్‌లో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. నీటి సమస్యపై గతంలో రెండు సార్లు మీకు ఫిర్యాదు చేశామని, కానీ ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాకపోవడంతో మేడ్చల్ పట్టణ ప్రజలు బాగా ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా శైలజ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై మున్సిపల్ అధికారులు కాని, మిషన్ భగీరథ అధికారులు కాని ఎవరూ స్పందించక పోవడంతో మళ్లీ మీకు వినతిపత్రం సమర్పిస్తున్నామని వివరించారు. ఈ సారి అయినా ప్రజల దహర్తిని తీర్చేందుకు గాను తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరామని ఆమె తెలిపారు. కాగా ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ స్పందించి ఇంతకుముందు మీరు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేము మున్సిపల్ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడాము కాని ఈ సమస్యను హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై విభాగం పరిధిలోకి వస్తుందని తెలిపారని వివరించారు. ఆ విభాగ అధికారులను పిలిచి మాట్లాడి ఈ సమస్యను త్వరగా పరిష్కరించే ప్రయత్నం చేసి ప్రజలు ఇబ్బంది పడకుండా తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాతూరి ప్రభాకర్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, వంశీ విజయ్ మంజరి, జిల్లా నాయకులు శ్రీకాంత్, రాగం అర్జున్, మహిళా నాయకురాలు అనిత యువ నాయకులు మహేష్, బాబు రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్ట్‌గేజ్ పేరుతో రిజిస్ట్రేషన్లు చేసుకొని మోసం

**అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిరసన అనంతరం బిక్షాటన.**
**దేశానికి వెన్నెముక్క రైతన్నతో భిక్షాటన బాధాకరం**
**పిఎన్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్**




వినూత్న నిరసన తెలుపుతున్న బాధిత రైతులు

**కుల్కచర్ల, నవంబరు 10, ప్రభాతవార్త:** మాడిగేజ్ పేరుతో రిజిస్ట్రేషన్లు చేసుకోని మోసం చేశారని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధిత రైతుల వినూత్న నిరసన చేపట్టారు. మండల పరిధిలోని అంతారం గ్రామానికి చెందిన పాండు,రాజు తదితర రైతులు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం బాధిత రైతులు బిక్షాటన చేపట్టారు. అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనకు పిఎన్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ మద్దతు తెలిపి రైతులతో కలిసి మాట్లాడుతూ..భూములు మాడిగేజ్ చేస్తే మీకు వడ్డలేని డబ్బులు ఇస్తామని చేసి అమక రైతుల నుండి రిజిస్ట్రేషన్ చేసుకున్నరని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 నవంబర్‌లో మాడిగేజ్ పేరుతో రిజిస్ట్రేషన్లు చేసున్నారు. మాడిగేజ్ చేసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగితే పొంతన లేని సమాధానం చెప్పుకొస్తున్నారని, ఇది గమనించి మోసపోయామని తెలుసుకోని గత కొన్ని రోజులుగా పోలీసులకు, తాహసిల్దార్‌కు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకున్న అక్రమార్కులను అరెస్టు చేసి మా భూములు మాకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య తిర్మలపూర్, అంతారం గ్రామాలల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

**కుల్కచర్ల, నవంబరు 10, ప్రభాతవార్త:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని డిసిసిబి జిల్లా డైరెక్టర్ పిఏసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని తిర్మలపూర్, అంతారం గ్రామాలల్లో వరి కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం పూర్తిగా అరబెట్టి కేద్రానికి తెవలన్నారు. ధాన్యం తీసుకొచ్చిన రోజే పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. తేమ శాతం పరిసిలించి, ధాన్యం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ కొండయ్య, సిఈఓ బక్కరెడ్డి,
కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షులు వెంటయ్య గౌడ్, మండల ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, సినియర్ నాయకులు ఆంజిలయ్య గౌడ్, నర్సింలు గౌడ్, చిన్నయ్య, భూపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కేశంపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ కిసాన్ మండల అధ్యక్షుడు కోడూరు రాములు అన్నారు. సోమవారం గ్రామంలో వెంకటమ్మకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునేందుకు ప్రోసిడింగ్సు అందజేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుపేదలకు పేరుకు మాత్రమే డబల్ రూమ్ బెడ్ రూమ్ ఇస్తామని గొప్పలు చెప్పారు తప్ప ఒక్క సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలో నే ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లను నిర్మించి ఇస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు వెంకటమ్మ మాట్లాడుతూ మాకు ఇందిరమ్మ ఇల్లు వచ్చేందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిడి మల్లారెడ్డి తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోడూరు నర్సింలు, భీమయ్య, రాజు, శ్రీశైలం ఎదురే మల్లేష్, చెన్నయ్య చెట్టేమోని నరసింహ ముదిరాజ్, నరసింహ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి

**ఫరూక్ నగర్ మండల విద్యాధికారి మనోహర్**



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ మనోహర్

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త:** విద్యార్థుల్లోని ప్రతిభను అనేక పోటీల ద్వారా వెలికితీయాలనిదానికి మంచి సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఫరూక్ నగర్ మండల విద్యా శాఖ అధికారి మనోహర్ సూచించారు. సోమవారం ఫెమినా షాద్ నగర్ మహిళా సేవ మండలి మరియు సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా ఫరూక్ నగర్ లోని జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం స్కూల్లో ఇంటర్నేషనల్ ఉర్దూ డేను పురస్క రించుకొని ఉర్దూ హెడ్ మిసెస్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎంఈఓ మనోహర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎంఈఓ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసాలు, మెహిందీ కాంపిటేషన్ నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని సొసైటీ నిర్వాహకురాలు ఆలియా సుల్తానా తెలిపారు. అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం ఉర్దూ మీడియం ప్రైమరీ అండ్ హైస్కూల్ అందరికీ పెన్నులు పెన్సిల్లు ఎగ్జామ్ పాడ్స్ మరియు బిస్కెట్స్ అరటి పండ్లు అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమానికి ఆలియా సుల్తానా తదితర ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.



## కెజిబివి పాఠశాలలో ఆకస్మిక తనిఖీలు

**కేశంపేట, నవంబరు 10, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని పాటిగడ్డలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మండల విద్యాధికారి చంద్రశేఖర్ తో కలిసి ఎంపీడీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం తోపాటు విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లయ్య, పాఠశాల ప్రత్యేక అధికారి గౌసియా బేగం సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలి

**ఘట్‌కేసర్, నవంబరు 10, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో చేపట్టిన రోడ్డు అభివద్ధి పనులను వేగవంతం గా పూర్తి చేయాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ హెచ్‌ఆర్‌డిసిఎల్ అధికారులను కోరారు. ఘట్‌కేసర్‌లో సోమవారం 100 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ఆగిపోవడంపై ఆమె అధికారులతో కలిసి పెండింగ్ పనులపై చర్చించారు. బస్‌టెర్మినల్ ఆవరణలోరోడ్డు కింద భూగర్భడ్రైనేజీ నిర్మాణంతో పాటు పలుచోట్ల నీటిపైపులైను పైనే ఉండగా వాటిని తిరిగి ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ నుంచి ఎస్టిమేషన్ ఇవ్వాల్సి ఉంటుందని ఇంకా రాకపోవడంతో పనులు చేయలేకపోతున్నామని హెచ్‌ఆర్‌డిసిఎల్ డిఈ, ఏఈ తెలిపారు. మరో వారం రోజుల్లో ఇస్టిమేషన్ వస్తే దానితో పాటు పనులు వేగవంతం చేస్తామని రోడ్డుపై ఉన్న విద్యుత్ ట్రాన్స్‌పర్మర్‌ను కూడా తొలగించి మరోచోట ఏర్పాటు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.



హెచ్‌ఆర్‌డిసిఎల్ అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో శ్రీ సంత్‌సేవాలాల్ జగదాంబమాత అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు.

## వైభవంగా శ్రీసంత్ సేవాలాల్ జగదాంబమాత విగ్రహ ప్రతిష్ఠాపన

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త:** అన్నోజిగూడలో నూతనంగా నిర్మించిన శ్రీ జగదాంబమాత శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టాపన పూజలు సోమవారం అంగరంగవైభవంగా జరిగాయి. మూడు రోజుల పాటు జరుగుతున్న స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో భాగంగా ప్రాత:కాలపూజ, మంటపదేవతా సహిత ప్రతిష్టాంగహోమాలు, యంత్రప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన పూజలు, బలిహరణ, మహా పూర్ణాహుతి, శిఖర కుంభాభిషేకం, మహదాశీర్వచనం రుత్విక్ సన్మానం వంటి పూజలు జరిగాయి. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ అభివృద్ధి కొరకు పోచారంకు చెందిన ఎస్‌వైఆర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్‌రెడ్డి ఆరు లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఆలయ కమిటీ చైర్మన్ గుగూలోత్ గోవింద్ నాయక్, బీజేపీ జాతీయ ఎస్‌టీ మోర్చా సభ్యుడు నానావత్ బిక్కునాథ్ నాయక్, ఆలయకమిటీ సభ్యులు రాంసింగ్ నాయక్, సీతారాంనాయక్, జితేందర్ నాయక్, కిషన్ నాయక్ స్థానిక నాయకులు బాలగోని చిన్న నర్సింహులు గౌడ్, బోయపల్లి సత్తిరెడ్డి, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రాధారపు శ్రీశైలం, తారాసింగ్ నాయక్, రూప్‌సింగ్ నాయక్, అబ్బవతి నర్సింహులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.



నూతనంగా నిర్మించిన ఆలయంలో కొలువుతీరిన శ్రీ సంత్‌సేవాలాల్ మహరాజ్ స్వామి విగ్రహ ప్రతిమ.



పోలీస్ అధికారుల సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తి స్వాతి రెడ్డి

## సెషన్స్ జడ్జిగా స్వాతిరెడ్డి పదవీ బాధ్యతలు


**న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్‌గా పోలీస్ అధికారులతో సమావేశం**

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త :** షాద్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ లోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తిగా విశిష్టమైన సేవలు అందించి 16వ జిల్లా అదనపు మరియు సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన న్యాయమూర్తి స్వాతి రెడ్డి ఈరోజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. 16వ జిల్లా అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిగా పదోన్నతి పొందిన న్యాయమూర్తి స్వాతి రెడ్డి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గా తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఇదే నెల 15వ తేదీన నిర్వహింప తలపెట్టిన స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవితో కలిసి పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్వాతిరెడ్డి స్పెషల్ లోక్ అదాలత్ సందర్భంగా ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే దిశగా ప్రయత్నించాలని ఆదేశించారు. రాజీమార్గమే రాజ మార్గంగా సాగే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షి దారులందరూ ఉపయోగించుకుని తమ తమ కేసులను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఫోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, షాద్‌నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, పట్టణ సీఐ విజయకుమార్, కేశంపేట సీఐ నరహరి, కొత్తూరు ఎస్సై గోపాలకృష్ణ, నందిగామ ఎస్ఐ యాదయ్య, కొందుర్గు ఎస్సై రవీంద్రనాయక్, చౌదరి గూడెం ఎస్సై సక్రియ నాయక్ మరియు కోర్టు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసి బిడ్డను విమర్శించడమేనా బిసి సేన పద్ధతి

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి**

**షాద్‌నగర్, నవంబరు 10, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం ఏర్పాటుచేసిన బిసి సేన అంటే తమ కాంగ్రెస్ పార్టీకి ఎంతో గౌరవం ఉందని అలాంటి సంఘంలో ఉంటూన్న కొందరు బీసీ బిడ్డగా ఎదుగుతున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను చూసి ఓర్వలేక నిందారోపణలు చేయడం బిసి సేన మహిళా నాయకురాలు ప్యాట జయశ్రీకి తగదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి, షాద్ నగర్ సీనియర్ నాయకురాలు



నాగమణి

వ్యాఖ్యలు తన దృష్టికి వచ్చాయని అలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమని అన్నారు. తాము కూడా అందరం బిసి బిడ్డలమేనని బిసి బిడ్డలపై నిందారోపణలు చేయడం బిసి సేన నాయకులకు తగునా? అని ఆమె ప్రశ్నించారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT MEDCHAL**
**O.S. No. 814 OF 2025**

Between:
1. **Mrs. Shanaz** W/o Late Mr. Bahadur Ali Lalani
2. **Mr. Barkat Ali Lalani** S/o Late Mr. Bahadur Ali Lalani.
3. **Mr. Ameen Lalani** S/o Late Mr. Bahadur Ali Lalani, ...**Plaintiffs**

AND

1. **The Tahsildar,** Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District, Telangana State
2. **All Concerned.** ...**Defendants**

**NOTICE**

Please take notice that the above said case is filed by **Mrs. Shanaz** W/o Late Mr. Bahadur Ali Lalani, Mr. Barkat Ali Lalani S/o Late Mr. Bahadur Ali Lalani and Mr. Ameen Lalani S/o Late Mr Bahadur Ali Lalani as the legal heirs of the deceased Late Mr. Bahadur Ali Lalani and consequently the Plaintiffs be entitled to succeed the suit schedule property of the deceased Late Mr. Bahadur Ali Lalani in respect of the residential flat bearing **Flat No. 101 on First Floor in Rose-A Block Door No 3-38/RA/101 (PTI No. 1265207350), of "GARDEN HOUSING"** in Survey No. **105/E** situated at **Kompany Village and Municipality,** Dundigal-Gandimaisamma Mandal (erstwhile Quthbullapur Mandal), Medchal-Malkajgiri District (erstwhile Ranga Reddy District)-500 014, Telangana State, super built-up area of **550.00 Square Feet** (including common areas) along with the proportionate undivided share of land equivalent to **26.00 Square Yards** out of the Schedule "A" Property, having purchased from **THE GARDEN MUTUALLY AIDED CO-OP. HOUSING SOCIETY LIMITED** through registered sale deed vide **Document No. 2207 of 2017, Book-I,** dated **16th day of March, 2017** registered in the office of the **Sub Registrar, Balanagar (1523).**
The above said case is posted on **20.12.2025** in which you are arrayed as Defendant No.02. As the Hon'ble court has directed to issue the present paper publication, therefore, any person or authority or organization having any interest, claim or objection is required to appear before the Hon'ble Court on **20.12.2025 at 10.30 A.M** either in person or through your advocate informing the same, failing which the matter will be decided on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
**Sd/- M/s ZUBAIR FAZAL,** Advocate
**Counsel for the Plaintiffs**
Flat No.501, 5th Floor, Mount Nasir Apartments, Besides Ravindra Bharathi, Saifabad, Hyderabad-500004, T.S.

